నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

శనివారం 18 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 18, 2023 | MEDAK | పేజీలు PAGES : 12




అందోల్ : జోగిపేటలో నిర్వహించిన మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్‌ను గెలిపించాలని కోరుతున్న హోంమంత్రి మహమూద్ అలీ

# కాంగ్రెస్‌ను నమ్మితే అధోగతి

**కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేసే బాధ్యత గజ్వేల్ నియోజకవర్గ ప్రజలదే**

- నేడు దేశానికే ధాన్యాగారంగా తెలంగాణ
- అప్పుడు ఎట్లుండే గజ్వేల్ సెగ్మెంట్ ఇప్పుడు ఎట్లయ్యింది
- సీఎం కేసీఆర్ రాకతో మీ గౌరవం పెరిగింది
- ప్రభుత్వం ఏర్పడగానే అసైన్డ్ భూములకు పట్టాలిస్తాం
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- జగదేవ్‌పూర్, మర్కూక్, కుకునూర్‌పల్లి రోడ్‌షోలో పాల్గొన్న మంత్రి
- పెద్ద ఎత్తున హాజరైన నాయకులు,కార్యకర్తలు



జగదేవ్‌పూర్ రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు

**కాంగ్రెస్‌ను నమ్మితే అధోగతి తప్పదని** ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. శుక్రవారం జగదేవ్‌పూర్, మర్కూక్, కుకునూర్‌పల్లి, రాయపోల్ మండలాల్లో నిర్వహించిన రోడ్‌షోడ్‌ల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు ఓటేస్తే జనం మోసపోవడం ఖాయమన్నారు. కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేసే బాధ్యత గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు దక్కుతుందన్నారు. పదేండ్ల కిందట ఎట్లుండే మర్కూక్...ఇప్పుడు ఎట్లయ్యిందో తేడా గమనించాలని కోరారు. కేసీఆర్ రాకతో మీ గౌరవం, విలువ, ప్రతిష్టలు పెరిగాయన్నారు. రైతు పక్షపాతి సీఎం కేసీఆర్ పాలనలో నేడు తెలంగాణ దేశానికే ధాన్యాగారంగా మారిందని పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మొద్దన్నారు. 24గంటలు విద్యుత్ ఇస్తున్న బీఆర్ఎస్ కావాలా, మూడు గంటల విద్యుత్ ఇస్తామంటున్న కాంగ్రెస్ కావాలో ప్రజలు ఆలోచించాలన్నారు. నాడు గతుకుల గజ్వేల్...నేడు బతుకుల గజ్వేల్‌గా మారిందన్నారు. మూడోసారి అధికారంలోని రాగానే కల్యాణలక్ష్మి, ఆరోగ్యలక్ష్మి, రైతుబంధును పెంచుతామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికే మరోసారి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

*- గజ్వేల్ / మర్కూక్/ జగదేవ్‌పూర్/ కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 17*


లోపలి పేజీల్లో..


## మైనార్టీల సంక్షేమానికి

# మరిన్ని పథకాలు


11


- కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిది ఆర్ఎస్ఎస్ రక్తం
- ఆ పార్టీకి ఓటేస్తే మోసపోతం
- మైనార్టీలకు పెద్దపీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం
- అభివృద్ధికి కృషి చేస్తున్న క్రాంతికిరణ్‌ను గెలిపించాలి
- హోంమంత్రి మహమూద్ అలీ
- జోగిపేటలో మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం
- వేలాదిగా తరలివచ్చిన ముస్లింలు


12


## కారు జోరు..

# విపక్షాల బేజారు

- మెదక్, నర్సాపూర్ ప్రజా ఆశీర్వాద సభలు గ్రాండ్ సక్సెస్
- ఎన్నికల ప్రచారంలో జెట్ స్పీడ్‌తో దూసుకుపోతున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అస్త్రాలు
- బీఆర్ఎస్ శ్రేణుల్లో రెట్టించిన ఉత్సాహం

## ర్యాండమైజేషన్

# పూర్తిచేయాలి

**పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలి**

- పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు అనుమతించరాదు
- రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు అజయ్‌నాయక్
- ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష
- ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది నియామకం
- జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా


9


మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు అజయ్ వి.నాయక్





పాపన్నపేట మండలం ఎల్లాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

# అభివృద్ధిని చూసి ఓటేయాలి

**కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు**

- ప్రతిపక్షాలను నమ్మి మోసపోవద్దు
- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి
- పాపన్నపేట మండలంలో ఎన్నికల ప్రచారం


12


**కాంగ్రెస్‌కు నమ్మి ఓటు వేస్తే కరెంట్ కష్టాల పాలవుతామని,** కాంగ్రెస్ నాయకులకు కుర్చీమీద ఉన్న యావ ప్రజల మీద లేదని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పాపన్నపేట మండలంలోని ఎల్లాపూర్, శానాయిపల్లి, తుమ్మలపల్లి, పొడ్చన్‌పల్లి, పొడ్చన్‌పల్లి తండా, నాగ్సాన్‌పల్లి, శేరిపల్లి, గాంధారిపల్లి, జైపురం, అన్నారం, అబ్లాపూర్, కొత్తపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మితే నట్టేట మునుగుతామన్నారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

*- పాపన్నపేట, నవంబర్ 17*